Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 207 | సోమవారం 19 జనవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఇరాన్ ఆందోళనల్లో
# 5,000కు చేరిన మృతుల సంఖ్య

టెహ్రాన్ - సూర్య వాస్తవం :




దేశవ్యాప్తంగా చేపడుతున్న హింసాత్మక ఆందోళనలతో మృతుల సంఖ్య 5,000కు చేరిందని ఇరాన్ అధికారి ఒకరు ఆదివారం తెలిపారు. మృతుల్లో సుమారు 500మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారని అన్నారు. అమా యక ఇరాని యన్లు మరణించడానికి, ఉగ్రవాదులు, సాయుధ అల్లర్లు కారణమని అన్నారు. వాయువ్య ఇరాన్‌లోని - మిగతా 2లో..

# రక్తమోడిన బీజాపూర్

- మరో ఇద్దరు మావోయిస్టులు మృతి
- ఆరుకు పెరిగిన మృతులు

బీజాపూర్ - సూర్య వాస్తవం

ఛత్తీస్‌గడ్‌లోని బీజాపూర్‌లో రెండోరోజూ తుపాకులు గర్జించాయి. ఆదివారం మరో ఇద్దరు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల సంఖ్య ఆరుకు పెరిగింది. బీజాపూర్ జిల్లా ఎస్‌పి జితేంద్ర యాదవ్ తెలిపిన వివరాల ప్రకారరౌ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో



మావోయిస్టులు, పోలీసు బలగాలకు మధ్య ఎదురు కాల్పులు ఆదివారం కూడా కొనసాగాయి. ఈ ప్రాంతంలో మావోయిస్టులున్నారన్న - మిగతా 2లో..

## మీరు, మీరు చూసుకోండి...
# మా మంత్రుల జోలికి రావొద్దు

- మీడియాకు రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం
- మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు తన వివరణ తీసుకోవాలని సూచన
- సింగరేణి టెండర్లలో అవినీతికి తావులేదు, అనుభవం ఉన్నవారికే కాంట్రాక్టులు అని స్పష్టం
- అయోధ్యలా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ,
- ఖమ్మంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

హైదరాబాద్- సూర్య వాస్తవం :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా - మిగతా 2లో..

# ఏపీ రాజధాని అమరావతే

- ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభలో నివాళులర్పించిన సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ సంక్షేమ బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు, 'క్రెడిట్ చోరీ' ఆరోపణల ఖండన
- 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం
- రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోమని హెచ్చరిక

అమరావతి- సూర్య వాస్తవం :



ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అవుతుందా మరి ఆయన (జగన్) ఎక్కువగా బెంగళూరులో ఉండేవారు, అటువంటప్పుడు దాన్నే రాజధానిగా ప్రకటించాల్సింది అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజధాని విషయంలో గత పాలకులు సృష్టించిన గందరగోళానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**ఏపీ రాజధాని అమరావతే**

రాజధానిపై ఐదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ఐదేళ్లుగా మన రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో బతికాం. మూడు రాజధానులంటూ గందరగోళం సృష్టించారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడు రాజధానుల నినాదం ఎక్కడైతే బలంగా వినిపించారో, అక్కడి ప్రజలు కూడా ఎన్డీయే అభ్యర్థులనే గెలిపించారు. ఇకపై ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఎవరైనా ఏపీ రాజధాని ఏది అని అడిగితే, మనమంతా గర్వంగా, కాలర్ ఎగరేసి 'అమరావతి' అని చెప్పుకుందాం. ఇది మనందరి రాజధాని, ప్రజా రాజధాని, దేవతల రాజధాని" అని చంద్రబాబు - మిగతా 2లో..

## తాతయ్య మీ జన్మ ధన్యం

- ఎన్టీఆర్‌కు మంత్రి లోకేశ్ ఘన నివాళి
- తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం ఎన్టీఆర్ అని కొనియాడిన మంత్రి
- పాత్రల ఫోటోలకు పూజలందడం తారకరాముడికి దక్కిన అరుదైన వరమని వ్యాఖ్య



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# దావోస్‌కు చంద్రబాబు బృందం ...

- పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన
- నాలుగు రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఐబీఎం, గూగుల్ క్లౌడ్, టాటా సన్స్ సహా పలు దిగ్గజాలతో భేటీ
- ప్రపంచ వేదికపై ఏపీని ప్రమోట్ చేసేందుకు ప్రత్యేకంగా 'ఏపీ లాంజ్' ఏర్పాటు

అమరావతి- సూర్య వాస్తవం :



ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్విట్జర్లాండ్?లోని దావోస్ పర్యటనకు బయల్దేరారు. ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) 2026 వార్షిక సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఉన్నతస్థాయి బృందంతో కలిసి ఆదివారం రాత్రి విజయవాడ నుంచి పయనమయ్యారు. ఢిల్లీ నుంచి ఈ రాత్రి 1.45 గంటలకు దావోస్ కు పయనమవుతారు. ఈ పర్యటనలో సీఎం వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పలువురు సీనియర్ అధికారులు ఉన్నారు. జనవరి 19 నుంచి 22 వరకు నాలుగు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో చంద్రబాబు అత్యంత బిజీగా గడపనున్నారు. మొత్తం 36 కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఇందులో భాగంగా 16 మంది పారిశ్రామిక దిగ్గజాలతో వన్-టు-వన్ సమావేశాలు, 9 రౌండ్?టేబుల్ సమావేశాలు, 3 దేశాల ప్రతినిధులతో ప్రభుత్వ స్థాయి భేటీలు జరగనున్నాయి. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, తయారీ, ఐటీ, ఫార్మా రంగాల్లో ఉన్న అవకాశాలను ప్రపంచానికి వివరించి, పెట్టుబడులను ఆకర్షించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబు.. - మిగతా 2లో..

## ఏపీ సమాచార కమిషన్‌కు
# కొత్త సారథులు...

- చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు
- ఆర్టీఐ కమిషన్‌కు నూతన నియామకాలు..
- ఐదుగురు కమిషనర్ల ఎంపిక
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్
- ముఖ్యమంత్రి నేతృత్వంలోని కమిటీ సిఫార్సులకు గవర్నర్ ఆమోదం
- నూతన కమిషనర్లు మూడేళ్లు లేదా 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగింపు

అమరావతి- సూర్య వాస్తవం :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్?కు ప్రభుత్వం కొత్త సారథులను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ) - మిగతా 2లో..

# ఇరాన్ ఆందోళనల్లో 5,000కు చేరిన మృతుల సంఖ్య

(మొదటిపేజీ తరువాయి)
ఇరానియన్ కుర్దిష్ ప్రాంతాల్లో జరిగిన అత్యంత తీవ్రమైన ఘర్షణలు అత్యధిక మరణాలకు కారణమ య్యాయని అన్నారు. ఈ ప్రాంతంలో కుర్దిష్ వేర్పాటువాదులు హింసాత్మక అల్లర్లను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఇజ్రాయిల్ విదేశాల్లో ఉన్న సాయుధ సమూహాలు ఆందోళన చేపడుతున్న వారికి ఆయుధాలు సమకూరుస్తున్నాయని మండిపడ్డారు.

# రక్తమోడిన బీజాపూర్

(మొదటిపేజీ తరువాయి)
సమాచారంతో భద్రతా దళాల సంయుక్త బృందం తనిఖీలు ప్రారంభించినట్లు తెలిపారు. శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులు దిలీప్ వెడ్జా, మాద్వి కోసా, లక్కీ మడ్కం, రాధా మెట్ట మరణించారు. ఆదివారం మరో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. వారిని గుర్తించాల్సి ఉందని ఎస్‌పి తెలిపారు. మృతదేహాల్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఘటనా స్థలం నుంచి ఎకె 47, 303 రైఫిల్, ఇన్సాస్, రైఫిల్‌తోపాటు భారీగా పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# దావోస్‌కు చంద్రబాబు బృందం ...

(మొదటిపేజీ తరువాయి)
ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణ, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఎన్విడియా వైస్ ప్రెసిడెంట్ కలిస్టా రెడ్?మండ్, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ వంటి వ్యాపార ప్రముఖులతో సమావేశమవుతారు. అలాగే యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రితోనూ భేటీ కానున్నారు. ప్రపంచ వేదికపై రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు దావోస్‌లో వరుసగా రెండో ఏడాది కూడా 'ఏపీ లాంజ్' పేరుతో ప్రత్యేక పెవిలియన్?ను ఏర్పాటు చేశారు. దావోస్‌కు వెళ్లే ముందు జ్యూరిచ్‌లో 20 దేశాల నుంచి వచ్చే ప్రవాస తెలుగువారితో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పర్యటన ఖర్చులను ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్?మెంట్ బోర్డ్ (ఏపీఈడీబీ) భరిస్తోంది. జనవరి 23న సీఎం బృందం తిరిగి హైదరాబాద్ చేరుకుంటుంది.

## ఏపీ సమాచార కమిషన్‌కు
# కొత్త సారథులు...

(మొదటిపేజీ తరువాయి)
ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు.

ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్?లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# తాతయ్య మీ జన్మ ధన్యం

- ఎన్టీఆర్‌కు మంత్రి లోకేశ్ ఘన నివాళి
- తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం ఎన్టీఆర్ అని కొనియాడిన మంత్రి
- పాత్రల ఫోటోలకు పూజలందడం తారకరాముడికి దక్కిన అరుదైన వరమని వ్యాఖ్య

**అమరావతి- సూర్య వాస్తవం :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఘన నివాళులు అర్పించారు. తన తాతయ్యను స్మరించుకుంటూ ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకమని, ఆయనో మహానాయకుడని కొనియాడారు. "తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లలో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండడం ఎన్టీఆర్ గారికి మాత్రమే దక్కిన అరుదైన వరం" అని పేర్కొన్నారు. నటుడిగా, నాయకుడిగా ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. "మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా, తెలుగువారి హృదయాల్లో సజీవంగా ఉన్న తాతయ్యా.. మీ జన్మ ధన్యమయ్యా!" అంటూ లోకేశ్ తన సందేశాన్ని ముగించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లోని అభిమానులు, టీడీపీ శ్రేణులు ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నాయి.



# ఏపీ రాజధాని అమరావతే

(మొదటిపేజీ తరువాయి)
ఉద్ఘాటించారు.

**యుగపురుషుడికి నివాళి**

ఎన్టీఆర్ తెలుగు జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక నాయకుడని చంద్రబాబు కొనియాడారు. "ఎన్టీఆర్ మనకు భౌతికంగా దూరమై 30 ఏళ్లు గడిచినా, ఆయన స్ఫూర్తి మనతోనే ఉంది. ఒకప్పుడు మదరాసీలుగా పిలవబడిన తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆయన ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఆయన. విద్యావంతులను, మేధావులను రాజకీయాల్లోకి ఆహ్వానించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు" అని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

**ఎన్టీఆర్ బాటలోనే సంక్షేమం**

ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తి అని చంద్రబాబు తెలిపారు. "ఆనాడు ఆయన రూ.2కే కిలో బియ్యం ఇచ్చి దేశంలో ఆహార భద్రతకు నాంది పలికారు. నేడు మేము అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఆయన రూ.35తో ప్రారంభించిన పింఛనను ఇప్పుడు రూ.4 వేలకు పెంచి గౌరవంగా అందిస్తున్నాం. ఆయన చూపిన బాటలోనే పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించాం, ఉగాది నాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం" అని వివరించారు.

**భూ హక్కులకు తిరుగులేని భరోసా**

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్?ను రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నాడు ఎన్టీఆర్ భూ రికార్డుల్లో పారదర్శకత కోసం మునసబు, కరణం వ్యవస్థను రద్దు చేస్తే, గత పాలకులు కొత్త అధికారులను సృష్టించి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారి కుట్రలను భగ్నం చేశాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా పూర్తిచేసి, బ్లాక్ చైన్, క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. నిన్ననే కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. కానీ కొందరు దీన్ని కూడా 'క్రెడిట్ చోరీ' అని విమర్శిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం మేము 2,500 ఎకరాలు సేకరిస్తే, గత ప్రభుత్వం ఐదేళ్లు దాన్ని పక్కన పడేసింది. అమరావతిని స్మశానం అన్నారు. వారి క్రెడిట్ అంతా ఇసుక, మద్యం, మైనింగ్, డ్రగ్స్, గంజాయి మాత్రమే" అని ఆయన విమర్శించారు.

**జలయజ్ఞానికి పునరంకితం**

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "ఎన్టీఆర్ హయాంలో తెలుగుగంగ, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు పునాది పడింది. మేము అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని జలకళతో నింపుతాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పూర్తి చేసి చూపిస్తాం. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం" అని ప్రకటించారు.

**శాంతిభద్రతలపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు హెచ్చరించారు. "రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. ఇప్పుడు కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు. ముఖ్యంగా పల్నాడులో గిల్లికజ్జాలు పెట్టుకుని రెచ్చగొడుతున్నారు. ఇలాంటివి మా దగ్గర నడవవు. నా దగ్గర తోక తిప్పలేరు. రాజకీయ ముసుగులో అరాచకాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. పల్నాడును ప్రక్షాళన చేసి శాంతియుత ప్రాంతంగా మారుస్తాం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**కార్యకర్తలే బలం.. కేంద్రంతో సమన్వయం**

కోటి మంది కార్యకర్తలున్న టీడీపీకి దేశంలో ఏ పార్టీకి లేనంత బలముందని చంద్రబాబు అన్నారు. "కష్టకాలంలో జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించిన కార్యకర్తలకు నా జీవితాంతం రుణపడి ఉంటాను. వారిని గౌరవంగా చూసుకునే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు.

జాతీయ రాజకీయాల్లో టీడీపీ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, తాము కూడా కేంద్రానికి అదే స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. "దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా ఆకాంక్ష" అని తన ప్రసంగాన్ని ముగించారు.

## మీరు, మీరు చూసుకోండి...
# మా మంత్రుల జోలికి రావొద్దు

(మొదటిపేజీ తరువాయి)
మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆరచవతీతీచస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు. అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభకోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు.

ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని, వైఎసచవతీతీచర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించామని చెప్పారు.

భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడుతూ, కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తానని మాట తప్పారని, తమ ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. మంత్రులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## దుబాయ్‌లో ఘనంగా
# ఎన్టీఆర్ 30వ వర్ధంతి

- దుబాయ్‌లో ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఎన్నారై టీడీపీ
- అన్నగారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు
- తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలిపారని కొనియాడిన వక్తలు
- పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రశంస
- ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని సభ్యుల సంకల్పం



**దుబాయ్ - సూర్య వాస్తవం :** తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి కార్యక్రమాన్ని దుబాయ్?లోని ఎన్నారై తెలుగుదేశం పార్టీ (టీడీపీ) విభాగం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, సభ్యులందరూ పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్నారై టీడీపీ నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలు, జ్ఞాపకాలు తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయని అన్నారు. ఒకవైపు వెండితెరపై అద్వితీయమైన నటనతో కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, మరోవైపు రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు స్ఫూర్తినిచ్చాయని గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా సమాజంలోని పేద వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ పెద్దపీట వేశారని వక్తలు పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో పేదల ఆకలి తీర్చిన ఆయన దార్శనికత చిరస్మరణీయమని అన్నారు. మహిళల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి కోసం ఆయన అమలు చేసిన విధానాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయని ప్రశంసించారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా సభ్యులందరూ సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబాయ్?లో నివసిస్తున్న పలువురు ఎన్నారై టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రియతమ నేతకు శ్రద్ధాంజలి ఘటించారు.

## విశ్వమానవుడు
# మన యోగి వేమన



**సూర్య వాస్తవం - స్పెషల్ టాస్క్ ఫోర్స్:** సర్దార్ పాపన్నను గౌడ కుల ప్రతినిధిగా, కనక దాసుని కురుబ కుల ప్రతినిధిగా, వడ్డే ఓబన్నను వడ్డె కుల ప్రతినిధిగా, శ్రీ కృష్ణ దేవరాయలుని బలిజ కుల ప్రతినిధిగా, యోగి వేమన రెడ్డి కుల ప్రతినిధిగా, మహర్షి వాల్మీకి బోయ కుల ప్రతినిధిగా, వీరబ్రహ్మేంద్రుడిని విశ్వకర్మ కుల ప్రతినిధిగా ఇలా చారిత్రక పురుషులు, యుగ పురుషులను కులాల గాటికి కట్టివేయడం ఈ మధ్య కాలంలో సంకుచిత ఆలోచనలు కలిగిన అభ్యుదయవాదులు చేస్తున్న పనికిమాలిన పని.ప్రజాకవి తాత్వికుడు తేలికైన పదాలతో అనుభవాలకు అక్షర రూపం కల్పించి, అలవోకగా ఆట వెలదులను రాసి, పండిత పామరులు మెప్పించిన కవివర్యులు యోగివేమన. లోకనీతులు సామాజిక చైతన్యంతో సమాజ మార్పుకోసం ఆరాటపడిన అచ్చమైన తెలుగు కవి. లక్ష్మమ్మ, తుంగకేశవుల దంపతులకు 1412 సంవత్సరంలో జన్మించారని చరిత్రకారులు చెప్తున్నారు. కొండవీటి రెడ్డి వంశంలో జన్మించిన వేమన సర్వ సౌభాగ్యాలను ఆడంబరాలను త్యజించి తాను తెలుసుకున్న వేదాంత రహస్యాలను జీవిత ధర్మాలను ఉత్తమ మార్గ విధానాలను ప్రజలందరికీ తెలియజేయడానికి దేశమంతా సంచరించారు. వానకు తడవని వారు, వేమన పద్యం నోటికి రానివారు ఉండరని లోకోక్తి. మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను నిరసించిన ఆధునిక సమాజ తాత్వికుడు.అసత్య మాడరాదని మూఢత్వం తగదని, కామ, క్రోద, లోభ, మోహ, మద, మాత్సర్యాలను అదుపులో పెట్టుకోవాలని, భూతదయ అవసరమని, ధర్మమే జయము అని చాటుతూ విగ్రహారాధన నిరసిస్తూ సమాజానికి అవసరమైన విషయాలను సులభమైన రీతిలో అందరికీ అర్థమయ్యేటట్లు వర్ణించారు.ఆలుమగలు మాయ-అన్నదమ్ములు మాయ, ఎలుక తోలు తెచ్చి ఏడాది ఉతికిన నలుపు నలుపే గాని రాళ్ల రప్పలు తెచ్చి రమ్యమౌ గుడికట్టెదరు, తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడు పుట్టనేమి వాడు గిట్టనేమి

పిండములను చేసి పితరుల తలపోసి కాకులకు పెట్టు గాడిదలరా, విప్రులెల్ల జేరి వెర్రి కూతలు కూసిసతి పతులను గూర్చి సమ్మతమున ముును ముహూర్త ముంచ ముండెట్లు మోసెరా అంటూ మూఢ విశ్వాసాలను రూపుమాపడానికి అక్షరాలను ఆయుధాలుగా వాడి సమాజం మార్పు కోసం తన జీవితాన్ని ధార పోసిన త్యాగశీలి యోగి వేమన. అంటరానితనాన్ని నిరసించాడు. ప్రాపంచిక జీవితంలో ఎంత మోసం, కపటం, నాటకం, దంభం గ్రహించిన వేమన సన్యాసుల బ్రతుకులలో కూడా అవే లక్షణాలున్నాయని తెలుసుకొన్నారు. వారి మోసమును ఎలుగెత్తి ఖండించారు. వేమన పద్యాలు లోక నీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. వేమన స్పృశించని అంశం లేదు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అస్థవ్యస్థత మీద వేమన కలం ఝుళిపించాడుపద్యాలన్నీ ఆటవెలది ఛందంలోనే చెప్పాడు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో, చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా చెప్పాడు వేమన. వేమన విగ్రహాలు ఫోటోలు బట్టలు లేకుండా దిగంబరంగా కనిపిస్తాడు. తల్లి గర్భం నుండి వచ్చేటప్పుడు బట్టలు లేవు, భూమిని విడిచి పోయేటప్పుడు కూడా ఏమీ లేకుండా పోతామని వైరాగ్యభావంతో బట్టలు కట్టుకోకుండా ఉన్నారని, మరి కొంతమంది గోచిగుడ్డ కట్టుకున్నాడని అంటారు. వేమన దిగంబరిగా సమాజంలో తిరగలేదు నాకు వైరాగ్యం ఉంది, కానీ సమాజానికి లేదు కదా అని సమాజానికి దూరంగా ఉన్నాడు. కులం మతం ప్రాంతం ఇహము పరము త్యజించిన విశ్వమానవుడు. వేమన సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు సిపి బ్రౌన్. తెలుగు భాషకు ఎనలేని సేవ చేసిన ఆంగ్లేయ అధికారి సీ. పి బ్రౌన్ మొదటి సారిగా వేమన పద్యాలను సేకరించడం మొదలుపెట్టాడు. వేమన ఎక్కడెక్కడ తిరిగాడో ఆ ప్రాంతాలన్నీ తిరుగుతూ ప్రజలను అడిగి తెలుసుకుని పద్యాలను చదివిస్తూ రాయడం మొదలు పెట్టాడు. ఆ పద్యాలన్నీ కలిపి 693 పద్యాలు మొదటిసారి సిపి బ్రౌన్ వేమన పుస్తకాన్ని వెలువరించారు?. ఆ తర్వాత మరికొన్ని సేకరించి 1214 పద్యాలు మరొక పుస్తకం ప్రచురించారు. వేమన ఆశు కవి, ప్రజా కవి దేశద్రిమ్మరి. అనేక ప్రాంతాలు తిరుగుతూ తన అనుభవాలను పద్యాల రూపంలో అప్పటికప్పుడు ప్రజలకు చెప్పేవాడు. అందుకే తన రాసిన పద్యాల సంఖ్య పై గంధరగోళం ఏర్పడింది. ప్రజలు పద్యాలు విని వాటిని గుర్తుపెట్టుకునేవారు. పద్యాలు విన్న ప్రజలు వేమన మా ఊరికి వచ్చినప్పుడు ఫలానా పద్యం చెప్పాడని అలా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెంది తెలుగు నేలంతా విస్తరించడం జరిగింది.

ఈ విధంగా ఎటువంటి పుస్తకం రాయకపోయినా పద్యాలు ప్రజల నోటి ద్వారా తెలుగు నేలంత విస్తరింపబడి సజీవమైన ఏకైక కవి వేమన మాత్రమే. వేమన పద్యాలు అందరికీ అందుబాటులో ఉన్నాయంటే అది సిపి బ్రౌన్ గారి కృషి ఫలితమే. భారతదేశంలో కుల వ్యవస్థ అనేక శతాబ్దాలుగా ఉనికిలో ఉంది దాని సామాజిక, రాజకీయ, ఆర్థిక, వ్యవసాయ పర్యావరణ చరిత్రను అనేక విధాలుగా రూపొందించింది. ఆధు నిక ప్రపంచంలోని సవాళ్లను మనం ఎదుర్కొంటున్నప్పుడు, కుల విభజన నుంచి సమాజాన్ని విముక్తి చేయడం అవసరం. అంటరానితనం వంటి కొన్ని ఆచారాలు పూర్తిగా కాకపోయినా, చాలా వరకు నిర్మూలించ పడినప్పటికీ, కుల వ్యవస్థ బలహీన పడటం లేదు. కుల రహిత సమాజం అంటే కులాల ఆధారంగా వివక్ష, అసమానతలు లేని, అందరూ సమానంగా గౌరవించబడే కలిసి జీవించే ఒక సామాజిక వ్యవస్థ కులాంతర వివాహాలు ప్రోత్సహించాలి, సామాజిక సమానత్వం కోసం కృషి చేయడం వంటివి అవసరం. కుల నిర్మూలన ద్వారా సమసమాజ స్థాపన, దేశ సమైక్యతను సాధించడము. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలను ప్రోత్సహించడం ద్వారా కులాంతర భావనలను పెంచడం, సామాజిక సంస్కరణల ద్వారా కుల రహిత సమాజ నిర్మాణానికి కృషి జరుగుతోంది. కులం ఆధారంగా జరిగే వివక్ష, పీడనను నివారించడానికి, అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి, దేశ ఐక్యతను, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి. సంక్షిప్తంగా, కుల రహిత సమాజం అంటే కులాల ప్రస్తావన లేని, మానవత్వమే ప్రధానంగా పరిగణించబడే సమాజం కోసం చేసే నిరంతర పోరాటం చేస్తామని వేమన జయంతి సందర్భంగా ప్రతిన బూనాలి.

# ఉపాధి హామీ పథకం రూపశిల్పి బేడీ

## నేడు యంగ్ ఇండియా ప్రాజెక్ట్ రూపశిల్పి నరేంద్ర సింగ్ బేడీ వర్ధంతి

ఆయన మరణం పౌర సమాజానికి గణనీయమైన నష్టాన్ని సూచిస్తుంది. తన జీవితాంతం, పేద అణగారిన వర్గాల, ముఖ్యంగా రైతులు గ్రామీణ కార్మికుల హక్కులను ఆయన సమర్థించారు. భారత దేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రూపొందించడంలో దాని అమలు పరచ డంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అనంత పురం జిల్లా పేరెత్తగానే బాహ్య ప్రపంచానికి గుర్తొచ్చేది స్వచ్ఛంధ సేవా సంస్థలు, ఇలాంటి స్వచ్ఛంధ సేవా సంస్థల పుట్టినిల్లు యంగ్ ఇండియా ప్రాజెక్ట్ ని నరేంద్ర సింగ్ బేడీ 55 సంవత్సరాల కిందట సెప్టెంబర్ 12 న పెనుకొండ దగ్గర గుట్టూరులో స్థాపించారు. పేరెన్నిక గల స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు ఇక్కడ పనిచేసిన వారే. ఆ రోజుల్లో జిల్లా పేరెత్తగానే గుర్తుకొచ్చేది కరువు, క్షామము, పేదరికం. గత ఐదు దశాబ్దాలుగా జిల్లాలో కరువు నివారణ, సుస్థిరత, మానవ హక్కులు, గ్రామీణ జీవన ప్రమాణాలు, విద్య, వైద్యం, నీటి నిల్వలు, ఇంకుడు గుంతలు, వలసల నివారణ, ఇంధన పొదుపు, సాంప్రదాయేతర ఇంధన వనరుల పెంపకం, ఆహారం, సేంద్రియ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయం, ఉపాధి కల్పన, జాతీయ ఉపాధి హామీ పథకం కార్యక్రమాల ద్వారా అభివృద్ధి వైపు ఉత్తమ పౌర సమాజమే లక్ష్యంగా యంగ్ ఇండియా ప్రాజెక్ట్ పనితీరు శ్లాఘించతగ్గది. గుట్టూరు లో గోల్గర్ అని క్యాడర్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి ఎందరో కళాకారులను, సామాజిక ఉద్యమకారులను, ఎన్జీఓలకు మానవవాదం, గతితార్కిక భౌతికవాదం, పేదరిక నిర్మూలన, జీవనోపాధి, కార్మికుల హక్కులు, ఉపాధి హక్కుపై తర్ఫీదు ఇచ్చారు. 2005లో చట్టంగా మారిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రభుత్వ కార్యాలయాల్లో అకస్మాత్తుగా ఉద్భవించిన విధానం కాదు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా కొనసాగిన ఉద్యమ ప్రస్థానం, పునాది స్థాయి పోరాటాలు, విధాన పరమైన వాదనలు, రాజకీయ జోక్యాల ఫలితం. ఈ సుదీర్ఘ ప్రయాణంలో నరేందర్ బేడీ నాయకత్వంలోని యంగ్ ఇండియా ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించింది. అయితే తరచూ మరిచిపోతున్న విషయం ఏమిటంటే, ఈ చట్టం పార్లమెంట్‌లో మొదలైన ఆలోచన కాదు, గ్రామీణ భారతదేశంలోని పొలాల్లో, గ్రామాల్లో, కార్మిక సంఘాల సమావేశాల్లో పుట్టింది. యంగ్ ఇండియా వంటి సంస్థలు నడిపిన ప్రజా పోరాటాల ద్వారా దశాబ్దాల పాటు ఇది రూపకల్పనకు ఆకృతి తీసుకొంది. యంగ్ ఇండియా ప్రాజెక్ట్ 1972 నాటికే అనంతపురం జిల్లాలో





రైతులతో పని ప్రారంభించింది. ఆ కాలంలోని అనేక స్వచ్ఛంద సంస్థల మాదిరిగానే, మొదట ఇది అభివృద్ధి ప్రాజెక్టులు, సహకార సంఘాలపై దృష్టి పెట్టింది. అయితే మైరాడాతో కలిసి రైతు సహకార సంఘాలను అమలు చేసిన అనంతరం 1981లో నిర్వహించిన సర్వే ఒక కలవరపెట్టే వాస్తవాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది, చిన్న రైతులు, వ్యవసాయ కూలీలు, అతి చిన్న రైతులు కూడా ఈ పథకాల నుంచి వెలివేయబడ్డారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములు, పెద్ద రైతులు, పెత్తందారీ రాజకీయ నాయకుల బంధువుల పేర్లపై అక్రమంగా నమోదు చేయబడ్డాయి. అనంతపురం జిల్లా పేరెత్తగానే బాహ్య ప్రపంచానికి గుర్తొచ్చేది స్వచ్ఛంధ సేవా సంస్థలు, ఇలాంటి స్వచ్ఛంధ సేవా సంస్థల పుట్టినిల్లు యంగ్ ఇండియా ప్రాజెక్ట్ ని నరేంద్ర సింగ్ బేడీ 56 సంవత్సరాల కిందట సెప్టెంబర్ 12 న పెనుకొండ దగ్గర గుట్టూరులో స్థాపించారు. పేరెన్నిక గల స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు ఇక్కడ పనిచేసిన వారే. ఆ రోజుల్లో జిల్లా పేరెత్తగానే గుర్తుకొచ్చేది కరువు, క్షామం, పేదరికం. గత ఐదు దశాబ్దాలుగా జిల్లాలో కరువు నివారణ, సుస్థిరత, మానవ హక్కులు, గ్రామీణ జీవన ప్రమాణాలు, విద్య, వైద్యం, నీటి నిల్వలు, ఇంకుడు గుంతలు, వలసల నివారణ, ఇంధన పొదుపు, సాంప్రదాయేతర ఇంధన వనరుల పెంపకం, ఆహారం, సేంద్రియ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయం, ఉపాధి కల్పన, జాతీయ ఉపాధి హామీ పథకం కార్యక్రమాల ద్వారా అభివృద్ధి వైపు ఉత్తమ పౌర సమాజమే లక్ష్యంగా యంగ్ ఇండియా ప్రాజెక్ట్ పనితీరు శ్లాఘించతగ్గది. వయోభారంతో యంగ్ ఇండియా ప్రాజెక్ట్ క్రియాశీలక పాత్రను నిలిపి వేసింది. నిరుద్యోగంలో పెరుగుదల, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, భారతదేశ కార్మిక మార్కెట్‌లో ఒక ముఖ్యమైన సమస్యను ఎత్తి చూపుతుంది. స్థిరమైన ఉపాధి కనుగొనడంలో యువకులు తరచుగా ప్రత్యేక మైన సవాళ్లను ఎదుర్కొనే వారు, పెరుగుతున్న గ్రామీణ నిరుద్యోగం తో పాటుగా, పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పట్టణ కేంద్రాలతో పోల్చితే గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు తక్కువ. గ్రామీణ యువత కలిగి ఉన్న నైపుణ్యాలు, అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల ద్వారా కోరుకునే నైపుణ్యాల మధ్య అసమతుల్యత ఉందని భావించిన నరేంద్ర బేడీ వాటి నిర్మూలనకు తన జీవితాన్ని ధారపోశారు. 1982లో ప్రాజెక్ట్ ఆధారిత పనిని విరమించి, భూమిలేని రైతులను కలుపుకొని గ్రామీణ కార్మికులను వారి చట్టబద్ధ హక్కుల కోసం సంఘటితం చేయాలని వైఐపి నిర్ణయించింది. ఈ నిర్ణయం కారణంగా భాగస్వామ్య ప్రాజెక్ట్ రద్దయినప్పటికీ, డచ్ దాత సంస్థ నోవిబ్ స్వతంత్రంగా పరిశీలన చేసి, వైఐపి హక్కుల ఆధారిత వ్యూహానికి మద్దతు ఇచ్చింది. 1980ల దశాబ్దం మొత్తం యంగ్ ఇండియా ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ అంతటా గ్రామీణ కార్మిక సంఘాలను, భూ పోరాటాలను నిర్మించింది. 1985 నాటికి ఒక విషయం స్పష్టమైంది---కనీస వేతనాలతో, హామీగల ఉపాధి లేకుండా గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించడం అసాధ్యం. 1986లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో, జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థలో వైఐపి ఒక జాతీయ సదస్సును నిర్వహించింది. “గ్రామీణ కార్మికులకు పని హక్కును చట్టబద్ధం చేయాల్సిన అవసరం”పై జరిగిన ఈ సదస్సులో ఏకగ్రీవంగా ఒక నిర్ణయానికి వచ్చారు---పేదరిక నివారణకు చట్టబద్ధ ఉపాధి హామీ తప్పనిసరి. ఆ కాలంలో ఉపాధిని హక్కుగా కాకుండా దయపూర్వక సంక్షేమంగా చూసే విధానాలకు ఇది ఒక విప్లవాత్మక ఆలోచన. పౌర సమాజానికి బేడీ చేసిన కృషిని శ్లాఘిస్తూ పౌర స్పందన వేదిక నాయకులు ప్రొ గంగంపల్లి వెంకటశివారెడ్డి, ప్రజాసైన్స్ వేదిక అధ్యక్షులు డా. ముచ్చుకోట సురేష్ బాబు, ఎంట్రీప్రెన్యూర్ సీఈవో గణేష్ అయ్యర్, గౌతమ బుద్ధ అభివృద్ధి సమాఖ్య కార్యదర్శి బాయినేని నాగేంద్ర ప్రసాద్, శ్రీ బాల్విన్, మైత్రేయి, పిట్టా బలరాం, వి కిష్టప్ప తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

**- ప్రొ.. గంగంపల్లి వెంకటశివారెడ్డి**

## యోగి వేమన రాష్ట్రస్థాయి
# శత జయంతి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

**- దగ్గరుండి ఏర్పాటను పూర్తి చేసిన ఎమ్మెల్యే కందికుంట**
**- వేమన జయంతి వేడుకలకు పలువురు మంత్రులు రాక**



**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం :** రాష్ట్రం నలు మూలలు గాండ్లపెంట మండలం కటారపల్లి వైపు చూసే విధంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో విశ్వకవి శ్రీ యోగి వేమన శతజయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. యోగి వేమన శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించ డానికి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నెల రోజుల నుంచి దగ్గరుండి శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాటులను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ అన్నింటిని పూర్తి చేశారు. గత నెల రోజుల నుంచి అధికారులను అపర్ణ చేసి శతజయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు. శత జయంతి వేడుకలకు హాజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులను వ్యక్తిగతంగా వెళ్లి ఆహ్వానించారు. నేడు నిర్వహించనున్న యోగి వేమన శతజయంతి ఉత్సవాలకు ప్రజల కూడా భారీ ఎత్తున హాజరవుతున్న నేపథ్యంలో పోలీసులు రెవెన్యూ అధికారులు వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం కతారుపల్లె లో విశ్వకవి యోగివేమన జయంతి ఉత్సవాలను అధికారికంగా ఈనెల 19 న(నేడు) కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు . రెవెన్యూ, స్టాంపులు ఉ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ,ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ , పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ఆరోగ్య, కుటుంబ సంక్షేమం వైద్య విద్యా మంత్రి సత్య కుమార్, వెనుకబడిన తరగతుల, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం ఉచేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత ఆంధ్రప్రదేశ్ నాటక రంగ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ , ప్రవచనకర్త సింహాచల శాస్త్రి ,సినీ గేయ రచయిత, దర్శకులు బాబ్జీ జిల్లా అధికారులు హాజరవుతున్నారు.

**యునెస్కో గుర్తింపు పొందిన విశ్వకవి వేమన.**
**ఆయన్ను స్మరించుకోవడం మన కర్తవ్యం.**
**రండి .....తరలి రండి**

సరళమైన భాషలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఆటవెలది పద్యాలను అందించి యునెస్కో గుర్తింపు పొందిన గొప్ప కవి వేమన . ప్రపంచ భాషా కవుల్లో గుర్తింపు పొందిన విశ్వకవి. ఆంధ్ర కబీర్ బిరుదాంకితుడు.సంఘ సంస్కర్త యోగివేమన జయంతి వేడుకలకు ఆబాలగోపాలం , అశేష ప్రజానీకం తరలిరండి. ఈనెల 19న కతారుపల్లెలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగస్వామ్యులు కండి. అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న యోగివేమన శుద్ధ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



# ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యం

**- తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడు ఎన్టీఆర్**
**- పులివెందుల టిడిపి ఇన్‌చార్జి బీటెక్ రవి**



**పులివెందుల – సూర్య వాస్తవం :** తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, అన్న నందమూరి తారక రామారవు 30వ వర్ధంతి సందర్భంగా పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ఆ మహనీయునికి ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని మనం ఘనంగా నిర్వహించుకుంటున్నాము. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధీశాలి ఎన్టీఆర్. రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి విప్లవాత్మక పథకాలతో పేదల గుండెల్లో 'అన్న'గా ఆయన సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. అధికారం అంటే భోగభాగ్యం కాదు, ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అని నిరూపించిన యుగపురుషుడు ఎన్టీఆర్. నేడు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమ పాలనతో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతు న్నారు. అలాగే యువనేత, మన ప్రియతమ నాయకులు మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ యువతకు అండగా ఉంటూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటిస్తూ, పేదరికం లేని సమాజం కోసం మన మందరం కృషి చేయాలి. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఆ మహ నీయుడు వేసిన అడుగులే మనందరికీ మార్గదర్శకం. సీఎం చంద్రబాబు నాయ కత్వంలో, లోకేష్ సమన్వయంతో తెలుగుదేశం పార్టీని మరింత శక్తివంతంగా తీర్చి దిద్దుదామని జై ఎన్టీఆర్.. జోహార్ ఎన్టీఆర్ అంటూ బీటెక్ రవి నినాదం పలికారు.

# వేంపల్లె ఓం శాంతి భవన్లో బాబా స్మృతి దినోత్సవ వేడుకలు



**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లెలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారి ఓం శాంతి భవన్లో ఆదివారం ప్రజాపిత బ్రహ్మబాబా స్మృతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని నిర్వాహకులు విజయా, త్రివేణి, సౌమ్యలు తెలిపారు. బ్రహ్మబాబా విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వేంపల్లె గ్రామ పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డితో కలిసి ఆయన స్మృతి దినోత్సవంకు గుర్తుగా దీపాలు వెలిగించి బాబా ప్రతి మానవుడిలో ఉన్నారని ఆయన్ను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరాకారి– మానవులు కంటికి కనిపించే భౌతిక శరీరం కాదని, మానవులు ఒక చేతన శక్తి ఆత్మ అని, నిర్వికారి– మనస్సులో చెడు ఆలోచనలు లేని స్థితి అని, నిరాహంకారి– మానవుడు తాను మాత్రమే చేయగలను మరియు తాను లేకుండా ఏమి జరగదు అనే అహంకార భావన నుండి విముక్తి పొందాలని బాబా చెప్పిన 3 గొప్ప మాటలను ప్రజలకు తెలిపారు. మహామంగళ హారతి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అలాగే శ్రీకృష్ణుడిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పాల్గొన్న వారందరికి తీర్థ ప్రసాదాలతో పాటు బాబా బ్రహ్మ భోజనం ఏర్పాటు చేశారు.

# లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్

**- అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు**




**ప్యాపిలి – సూర్య వాస్తవం :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టినటువంటి పథకాలలో ఉజ్వల గ్యాస్ ఒకటి. ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు కే,బీ.దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో చంద్రపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించడం జరిగింది. ఈ పథకం ద్వారా ఈ సంవత్సరం మండలానికి 200 గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ గ్యాస్ కనెక్షన్ కావాలంటే లబ్ధిదారుడు పేదరిక రేఖకు దిగువన (బీపీల్) కుటుంబానికి చెందినవారై ఉండాలి. 18 సంవత్సరాలు నిండిన మహిళ అయి ఉండాలి. ఈ ఉజ్వల గ్యాస్ పథకం (ఉజ్వల గ్యాస్ 2.0 )నరేంద్ర మోడీ 2021లో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం ద్వారా దేశంలో అనేక లక్షల మంది లబ్ధి పొందడం జరిగింది. ఉజ్వల గ్యాస్ అనేది పేద మహిళలకు వంట వాయువును అందించడం ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ఒక ముఖ్యమైన పథకం. ఈ ఉజ్వల గ్యాస్ కావలసినవారు స్థానిక ఏజెంట్ల ద్వారా మీ ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, ఏజెంట్ల దగ్గర అప్లికేషన్ ఇచ్చినట్లయితే మీకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వబడును.

# తండ్రి ఆస్తిలో కూతుర్లకు హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్

**- టీడీపీ ఎస్సీ సెల్ సభ్యులు**



**తొండూరు – సూర్య వాస్తవం :** తండ్రి ఆస్తిలో కూతుర్లకు సమాన హక్కు కల్పించిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని టిడిపి ఎస్సీ సెల్ సభ్యులు మిద్దె మురళి, అంబకపల్లి మునెయ్యలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ టీడీపీ కార్య కర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా మునెయ్య, మిద్దె మురళి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంపొందించి, తెలుగు ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేశారు. దేశ రాజకీయాల్లో తెలుగు వాళ్ళు తీసిపోరని, ఢిల్లీ గద్దె మీద తెలుగుబిడ్డను కూర్చో పెట్టేందుకు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇచ్చారు. పేదలకు రూ. 2/–కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి, ప్రతి పేదవారి ఆకలి తీర్చిన "పేదల దైవం అన్న ఎన్టీఆరు. పేదవారి కోసం దేశంలోనే ప్రప్రథముగా పక్కా ఇళ్లు కట్టించిన ఘనత ఎన్టీఆర్ గారిదే. వృద్ధ్యాప్యంలో ఉన్నవారికి ఆసరాగా, భర్తను కోల్పోయిన మహిళలకు అండగా, దివ్యఅంగులకు చేయూతగా పెన్షన్లు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్. బడికి వెళ్లే ఏ బిడ్డా ఆకలితో ఉండకూడదని "మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. గురుకుల పాఠశాలలను ప్రారంభించి, పేద విద్యార్థులకు విద్యను అందించిన పేదల పెన్నిధి అన్న ఎన్టీఆర్ అధికారంలో బీసీలకు ఆనాడే 20శాతం రిజర్వేషన్లు కల్పించి, బలహీన వర్గాలకు అధికారాన్ని చేరువ చేసిన ఘనత ఎన్టీఆర్ దే. దళితులకు రాజకీయ రిజర్వేషన్లు యస్.సిలకు 14శాతం నుంచి 15శాతం, ఎస్టీలకు 4 శాతం నుంచి 6శాతం వరకు పెంచారు. అలాగే మైనారిటీలకు రాజకీయంగా స్థానిక సంస్థలలో కో–ఆప్షన్ పదవులు కల్పించి, మైనార్టీ లకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మహిళలకు ఆస్థిలో సమాన హక్కులు కల్పించి, "అన్నా" అనే పదానికి నిర్వచనం చెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్. మహిళా విశ్వ విద్యాలయం స్థాపించి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారు. వ్యవసాయ భూమికి శిస్తు రద్దు చేశారు. రైతాంగం తమ భూముల వివరాల కోసం రెవెన్యూ అధికారులపై ఆధారపడకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి, యాజమాన్య హక్కుని కల్పించారు. బ్రిటిష్ వారు వదిలి వెళ్ళిన తాలూకా వ్యవస్థను రద్దు చేసి, ప్రభుత్వ పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలని మండలాలు ఏర్పాటు చేసిన పరిపాలనాదక్షుడు అన్న ఎన్టీఆర్. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ సభ్యులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**- ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినాంకాలమ్మ తల్లి**



**పులివెందుల – సూర్య వాస్తవం :** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవయే మాధవసేవ

**- రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** మానవసేవయే మాధవసేవ,పరుల సేవచే పరమాత్మని సేవ అని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.అన్నారు. ఆదివారం కడప జిల్లా చాపాడు మండలంలో పల్లవోలు లో ఉన్న భగవాన్ శ్రీ శ్రీ శ్రీ కాశినాయన వృద్ధాశ్రమాన్ని తులసి రెడ్డి సందర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా కటారీ వెంకటయ్య దంపతులు ప్రభుత్వ సహకారం లేకుండా ఈ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత కొంతకాలం కిందట కటారి లక్ష్మమ్మ స్వర్గస్తులయ్యారు. వెంకటయ్య వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ప్రతి ఆదివారం ఆశ్రమంలో రామాయణం, మహాభారతం, మహా భాగవతం చదవడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం తులసి రెడ్డి వృద్ధాశ్రమాన్ని సందర్శించి ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు, భాగవతులు శ్రీయుతులు యాగంటి బాలకృష్ణారెడ్డి, యాగంటి ద్వారకనాథరెడ్డి, పుట్టం అశోక్ కుమార్ రెడ్డి, జయరాం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,గోపాల్ గోపాలకృష్ణయ్య, కవులు గంగరాజు, కొండారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# సీపీఐ వజ్రోత్సవాల సభకు గుత్తి నుండి వెళ్లిన సీపీఐ నాయకులు

**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణ, మండల సిపిఐ నాయకులు నియోజకవర్గ సహాయ కార్యదర్శి,రమేష్ బాబు, మండల కార్యదర్శి రామదాసు, మండల సహాయ కార్యదర్శి, వెంకటరాముడు, పట్టణ కార్యదర్శి,రాజుయా దవ్,పట్టణ సహాయ కార్యదర్శిలు నజీర్, మహమాద సీనియర్ నాయకులు, షఫీ, డ్యానియల్, టీయం.బాషా, తదితరులు, గుంతకల్ నుండి స్పెష ల్ ట్రైన్‌లో ఖమ్మంకి బయలుదేరి వెళ్లారు.

# దివ్యాంగులకు నిత్యవసరాల వితరణ

**- దాతల చేయూత - దివ్యాంగుల జీవితాలకు సంపూర్ణ భవిత**
**- మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్**




**పులివెందుల– సూర్య వాస్తవం :** ప్రముఖ వైఎస్ఆర్సిపి సీనియర్ నేత సింగిల్ విండో ఈశ్వరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒక కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్, కో–ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళితో కలిసి ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు సమకూర్చిన నిత్యవసర సరుకులను 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పులివెందుల మండలం వెంకటాపురం గ్రామంలో పేద కురుబ కుటుంబంలో జన్మించి, ఎంతోకష్టపడి, శ్రమకోర్చి, స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదిగి, సేవాతత్పరతతో తానుసంపాదించిన దాంట్లో కొంత మొత్తాన్ని అనాథలు, నిరుపేదలు, వికలాంగులకు ప్రతి ఏటా సమాజసేవా కార్యక్రమాలు చేపడు తున్న ఈశ్వరయ్య నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, ధర్మవరం వికలాంగుల సంఘం నాయకులు ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి ఏటి పండుగలో అపశృతి

**బెలూన్ బౌన్సర్ కూలి 20 మంది చిన్నారులు ఇరుక్కుపోయిన ఘటన**




**నాయుడుపేట– సూర్య వాస్తవం :** నాయుడుపేట పట్టణంలోని స్వర్ణముఖి నదిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వైభవంగా నిర్వహించిన స్వర్ణముఖి ఏటి పండుగ కార్యక్రమంలో ఆదివారం సాయంత్రం ప్రమాదకర ఘటన చోటుచేసుకుంది. చిన్నపిల్లల వినోదం కోసం ఏర్పాటు చేసిన బెలూన్ బౌన్సర్ హఠాత్తుగా గాలి తగ్గిపోవడంతో ముడుచుకుపోయి, అందులో ఆడుకుంటున్న సుమారు 20 మంది చిన్నారులు ఇరుక్కుపోయారు. ఊపిరాడని పరిస్థితి నెలకొనడంతో అక్కడున్న తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పరిస్థితిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బౌన్సర్?లో చిక్కుకున్న పిల్లలను బయటకు తీసివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న నాయుడుపేట పట్టణ సీఐ బాబీ ఆదేశాల మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను హెచ్చరించారు. అయితే, నిర్వాహకుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా పిల్లల ఆటస్థలాలు ఏర్పాటు చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తక్షణమే స్పందించకపోతే తీవ్ర ప్రాణనష్టం జరిగి ఉండేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఘటన అనంతరం కూడా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంపై ప్రమాదానికి గురైన పిల్లల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవ శిఖరం

# ఎన్టీఆర్ ఆశయ సాధనే మన మార్గం

### - మారెడ్డి జోగిరెడ్డి అజ్జుగుట్టు రఘునాథరెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు అత్యంత ఘనంగా టిడిపి నాయకులు శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , వేంపల్లె మండల టీడీపీ ఇంచార్జ్ మునిరెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ,నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నగారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ప్రవేశించి సంక్షేమ రాజ్య స్థాపనకు నాంది పలికారని కొనియాడారు. నాడు ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు, జనతా వస్త్రాలు వంటి పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని, అధికారం అంటే భోగభాగ్యం కాదు ప్రజలకు సేవ చేసే అవకాశమని ఆయన నిరూ పించారని గుర్తుచేశారు. నేడు ఎన్టీఆర్ ఆశయాలను పుణికిపుచ్చుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమ పాలనతో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతున్నారని, అదేవిధంగా యువనేత నారా లోకేష్ యువతకు భరోసా నిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాల్గొని నివాళులర్పించారు.

## ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుద్దాం..

# ఆయన బాటలో నడుద్దాం

### - ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి
### - రక్తదానం చేసిన టిడిపి నాయకులు






**కర్నూల్ -సూర్య వాస్తవం :** కర్నూలులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మా, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి నవీన్ పోతురాజు రవి కుమార్ కెవి సుబ్బారెడ్డి ఇతర రాష్ట్ర, జిల్లా టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళి అర్పించడం జరిగింది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామా రావు 30వ వర్ధంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. సినీ వినీలాకాశంలో ధ్రువ తార, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడు, తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహ నీయుడు మనకు ఆదర్శమని అన్నారు. ఆయన వేసిన బాట మన అందరికీ అనుసరణీయమని కొనియాడారు.



## విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు

# నందమూరి తారక రామారావు

### - ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి
### - నివాళులు అర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి



**వేముల - సూర్య వాస్తవం :** తెలుగువాడి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, మహా నాయకుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డా. పద్మశ్రీ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా వేముల మండల కేంద్రంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, ఆయన సోదరుడు శేషారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు బ్రహ్మయ్య, నాయిని చెరువు చైర్మన్ కూనపూరి రాములు, ఓబుళరెడ్డి యాదవ్ మండల నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పిస్తూ తెలుగుదేశానికి ఆయన చేసిన సేవలను కొనియడారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జాతీయ గ్రామీణ

# ఉపాధి హామీ పథకన్ని కొనసాగించాలి

### - కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



**లింగాల - సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలంలోని చిన్నకూడాల దగ్గర పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, లింగాల మండలాద్యక్షులు మోయిల్ల శివ శంకర్ రెడ్డిల అద్వర్యంలో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకన్ని కొనసాగించాలని ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో ఆచరణలోకి వచ్చిన పథకానికి ఇప్పుడు బిజెపి ప్రభుత్వం నీరు కారుస్తుందన్నారు. అంతేకాకుండా ఈ పథకాన్ని 2006 ఫిబ్రవరి 2 తేదీన బండ్లపల్లె గ్రామంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, వైయస్ రాజశేఖర్ రెడ్డిలు ప్రారంభించారు.

పేద బడుగు బలహీనవర్గాలకు మేలు చేసే విధంగా ఈ పథకాన్ని రూపొందిస్తే ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం లేకుండా చేయాలని చూస్తుంది అన్నారు అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10శాతం మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వచ్చేవి అన్నారు. అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, పులివెందుల నగర ఉపాధ్యక్షులు చంద్ర బాబు కాంగ్రెస్ నాయకులు సాయి,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు కమిటీలను

# ఎన్నుకొన్న వైసీపీ



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి ఆర్.యస్‌లో గుంతకల్ మాజీ శాసనసభ్యులు నియోజక వర్గ సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి ఆదే శాల మేరకు మరియు అనంతపు రం జిల్లా వైయస్సార్ పార్టీ ఉపాధ్య క్షురాలు వై. నైరుతి రెడ్డి, గుత్తి పట్టణ కన్వీనర్ కప్పల బండ మధు సూదన్ రెడ్డి సూచన మేరకు వైసీపీ పిలుపు మేరకు అనుబంధ సంఘాల కమిటీ, వార్డు కమిటీల నియామకానికి ఆదివారం గుత్తి మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో వార్డు కమిటీ, అనుబంధ కమిటీ లను 7 వ వార్డు నాయకులు సమావేశమై వార్డు కమిటీలను నియమించారు. వార్డు కమిటీగా అధ్యక్షు డిగా పోగుల అరుణ్ కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది.మరియు వార్డు వైస్ ప్రెసిడెంట్‌గా వడ్డే అశోకుని ఎన్నుకోవడం జరిగింది.మిగిలిన కమిటీలన్నీ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుత్తి మున్సిపాలిటీ ఏడవ వార్డు కౌన్సిలర్ వరదరాజులు వార్డు ఇన్చార్జ్ కే యం రంగనాయకులు,స్టోర్ మస్తా న్,భాస్కర్ బాబు, నరసింహులు, ఆటో ఈర్రన, లింగారెడ్డి, పూల సలీం, మహేష్ రెడ్డి, రవితేజ, హరి నారా యణ, హుస్సేన్ వలి, దేవవారం, అఖిల్, జయరాం, టీ.రంగ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కాశిరెడ్డి నాయన జన్మదిన వేడుకలు

### - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**లింగాల - సూర్య వాస్తవం :** లింగాల మండలం లింగాల గ్రామంలో వనంబావి దగ్గర వెలసిన శ్రీ కాశిరెడ్డి నాయన స్వామి జన్మదిన వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి స్వామి వారికి సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నుండి నిర్వహించిన కోలాట ప్రదర్శనలు, చెక్కభజనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్త జనానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు అదేవిధంగా సాయంకాల సమయాన స్వామి వారి సంకీర్తనలతో భజన కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ ఆశయాలే మా మార్గదర్శకం

### - ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి



**డోన్ - సూర్య వాస్తవం :** నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలోని తారక్ రామ్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు జాతి గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహాను భావుడని కొనియాడారు. రాజకీయాల్లో విలువలకు, సంక్షేమ పాలనకు నాంది పలికిన దివ్య వ్యక్తిత్వం ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగించడమే తమ కర్తవ్యమని, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.



# తెలుగువారి ఆరాధ్య దేవుడు ఎన్టీఆర్..

- ఆంధ్ర రాష్ట్ర స్థితి గతిని మార్చిన మహానీయుడు ఎన్టీఆర్...
- ఎన్టీఆర్ వర్ధంతి జరుపుకోవడం నా అదృష్టం...?
- వేయి మార్క్ దాటి రికార్డు కెక్కిన రక్తదానం
- రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** ఆంధ్ర రాష్ట్ర స్థితిని, గతిని మార్చిన మహా నాయకుడు కావడం వల్లే ఎన్టీఆర్ మరణించి 30 సంవత్సరాల అవుతున్న నేటికీ వేలాదిమంది తరలివచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ కళ్యాణ మంటపంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మొదటి సారి యువతులు, యువకులు వచ్చి రక్తదానం చేయడం ఒక శుభపరిణామం అన్నారు. రక్తదానంపై నవతరానికి ఉన్న అవగాహన, సమాజంపై ఉన్న బాధ్యతను తెలియజేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకే కాదు, మానవత్వానికి చిరునామాగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన వర్ధంతి రోజున రక్తదానం వంటి సేవా కార్యక్రమం నిర్వహించడం ఆయనకు నిజమైన నివాళన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని పిలుపునిచ్చారు. శిబిరంలో యువత, విద్యార్థులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, బళ్ళారికి చెందిన విమ్స్ వైద్యశాల సహకారం మరువలేని దన్నారు. ఈ శిబిరం ద్వారా సేకరించిన 1131 యూనిట్ల రక్తాన్ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తో పాటు బళ్లారిలోని విమ్స్ వైద్యశాలకు పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్సలు పొందుతున్న రోగులకు ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో ప్రజల్లో సేవాభావాన్ని మరింత పెంపొందించినట్లు అయిందన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద ప్రతినిధులు, ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, కాలవ సన్నన్న, కాదలూరు మోహన్ రెడ్డి, వన్నా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగల్లీ రాజు,పురుషోత్తం, మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు,బండి భారతి, ప్రశాంతి,భలే శంకర్,బుదురు తిప్పేస్వమి, కరెన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.





# విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్

**- రాజంపేట పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు**

**రాయచోటి–సూర్య వాస్తవం:** 'విశ్వ విఖ్యాత నట సార్వభౌమ' అద్భుతమైన నటన, దార్శనిక నాయకత్వం, తెలుగువారి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న నాయకుడు నందమూరి తారక రామారావు అని రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. ఆదివారం ప్రీతం రెసిడెన్సి పక్కన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి రాయచోటి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులతో కలిసి ప్రసాద్ బాబు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో అగ్ర కథానాయకుడిగా, దర్శ కుడిగా, నిర్మాతగా సుమారు 300 చిత్రాలలో నటించారన్నారు. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో తనదైన ముద్ర వేశారని చెప్పారు. అలాగే తెలుగుదేశం పార్టీని స్థాపించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించారు, ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేశారు. శ్రీకృష్ణుడి పాత్రలో, శ్రీరాముడి పాత్రలో ఆయన నటన ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయిందని ఆయన అన్నారు.నందమూరి తారక రామారావుని "విశ్వ విఖ్యాత నట సార్వభౌమ" అని పిలవడం వెనుక ఆయన నటజీవితం, ప్రజా సేవ, తెలుగు జాతికి ఆయన చేసిన సేవలు ఉన్నాయి, ఇది తెలుగు ప్రజల గుండెల్లో ఆయనకున్న స్థానాన్ని తెలియజేస్తుందని ప్రసాద్ బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ప్రముఖ మైనార్టీ శ్రేణులు ఇర్షాద్ ఖాన్, ఎస్.కే. హెచ్, సయ్యద్, రసూల్ ఖాన్, గౌస్ పీర్, రెడ్డి, రియాజ్, షకీల్, ఫయాజ్, షఫీ యుల్లా, జంషీద్, ఎర్రగడ్డల మండి ఫారుక్, రైతు మార్కెట్ ఖాదర్బాస్ తదితరు రాజం పేట పార్లమెంటరీ అధ్యక్షుడు ప్రసాద్ బాబు పుట్టినరోజు సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రత్యేక జిల్లా కోసం 12వ రోజుకు చేరిన దీక్షలు

**రాయచోటి – సూర్య వాస్తవం :** రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కోరుతూ రాయచోటిలో చేపట్టిన సామూహిక నిరాహార దీక్షలు ఆదివారానికి 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ద్విచక్ర వాహన రిపేరు చేసేవారు (స్కూటర్ మెకానిక్స్) దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మెకానిక్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము వాహనాలకు రిపేర్లు చేస్తాం, కానీ పాలకులు మా ప్రాంతానికి చేసిన అన్యాయాన్ని మాత్రం సహించలేకపోతున్నాం. రాయచోటిని జిల్లాగా ప్రకటించేంత వరకు మా రెంచులు, స్పానర్లు పక్కన పెట్టి న్యాయ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారిఅభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ శిభిరానికి సందర్శించిన ఎస్టియు జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాయచోటిని 14 మండలాలతో కూడిన ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కోల్పోవడం వల్ల రాయచోటి ప్రాంతంలోఉపాధి పనులు తగ్గి పేదల బ్రతుకులు రోడ్డున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాగా ఏర్పాటు చేస్తే అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు , కర్షకులు, శ్రామికుల బ్రతుకులు బాగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆదివారం దీక్షలు చేస్తున్న స్కూటర్ మెకానిక్ లను స్థానిక. జమియత్ ఉల్మా –ఏ– హింద్ సభ్యులు పండ్లు పానీయాలు అందించి దీక్ష విరమింపజేశారు.



# దేవి రెడ్డి శివశంకర్ రెడ్డితో వీరారెడ్డి మర్యాదపూర్వక భేటీ



**పులివెందుల – సూర్య వాస్తవం :** వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి తో పులివెందుల వైకాపా నాయకులు వీరారెడ్డి మర్యాద పూర్వక భేటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదు లోని దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి స్వగృహంలో పులివెందుల వైకాపా నాయకుడు, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి శివశంకర్ రెడ్డితో మర్యాదపూర్వక భేటీ నిర్వహించి వివిధ రాజకీయ అంశాలు, వ్యక్తిగత వివరాలకు సంబంధించి కుశల ప్రశ్నలతో భేటీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ కారణజన్ముడు, తెలుగు భాషోద్ధారకుడు

**- నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె –సూర్య వాస్తవం:** స్వర్గీయ ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని తులసి రెడ్డి దంపతులు ఆదివారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర వినీల ఆకాశంలో, రాజకీయ రంగంలో ఆయన ఒక ధ్రువతార అన్నారు. బడుగు బలహీనవర్గాల వారికి కూడు, గూడు,గుడ్డా అందించిన అసలైన ప్రజాస్వామ్య ప్రవక్త అని కీర్తించారు. సమాజమే దేవాలయం, సామాన్య మానవుడే నా దేవుడు, ఆ దేవునికి నైవేద్యం సమర్పించడమే నా సిద్ధాంతం అని సరికొత్త సామ్యవాన సిద్ధాంతాన్ని ప్రవచించిన నాయకుడు ఆయన. తెలుగు భాష వైభవానికి కృషిచేసిన అసలైన తెలుగు బిడ్డ. తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా సాగునీటి ప్రాజెక్టులు ఎన్టీఆర్ మానస పత్రికలు. ఎన్టీఆర్ జీవితం ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియా డారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జగన్ ప్రభుత్వం జారీచేసిన జీవో 85ను రద్దు చేయాలని, ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తప్పనిసరి చేయాలని, ఎన్టీఆర్ మానస పుత్రికలైన తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులను పూర్తి చేయాలని అప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని తులసి రెడ్డి తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి సూచించారు. వర్ధంతి కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాఘ మాసం విశిష్టత



**పులివెందుల – సూర్య వాస్తవం :** మాఘ మాసం హిందూమతంలో అత్యంత పవిత్ర మైనది, ఈ నెలలో నదీ స్నానం చేయడం, విష్ణువును పూజించడం, దానధర్మాలు చేయడం ద్వారా కోటి క్రతువుల పుణ్యం లభిస్తుంది, సర్వ పాపాలు నశిస్తాయి; ఈ మాసంలో చేసే నదీ స్నానం గంగానది స్నానంతో సమానం, దీనిని "మాఘ స్నానం" అంటారు, ఇది ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక ఉన్నతికి తోడ్పడుతుంది. ముఖ్యంగా, ఈ మాసంలో మఘ నక్షత్రంలో చంద్రుడు ఉంటాడు, మహాశివరాత్రి, వసంత పంచమి, మకర సంక్రాంతి వంటి ముఖ్యమైన పండుగలు వస్తాయి, ఇవి శుభకార్యాలకు, యజ్ఞయాగాదులకు శ్రేష్ఠమైనవి.

**మాఘ మాసం విశిష్టతలు:** నదీ స్నానం (మాఘ స్నానం): ఉదయాన్నే నదిలో స్నానం చేయడం శ్రేష్ఠం; నదీ స్నానం చేయలేనివారు చెరువు, కొలను, బావి నీటితో స్నానం చేయవచ్చు, ఇది పుణ్యఫలాన్నిస్తుంది. పూజలు, దానాలు: శ్రీమన్నారాయణుడిని పూజించడం, నువ్వులు, బెల్లం, ఉప్పు వంటివి దానం చేయడం మంచిది; సూర్యునికి అర్ఘ్య సమర్పణ కూడా ముఖ్యమైనది.

**పవిత్ర దినాలు:**

**మకర సంక్రాంతి:** సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడం.

**రథ సప్తమి:** సూర్య భగవానుడికి అంకితం.

**మహాశివరాత్రి:** లింగోద్భవ కాలం, శివారాధనకు పవిత్రమైనది.

**వసంత పంచమి:** వసంత రుతువుకు స్వాగతం.

**మాఘ పౌర్ణమి:** కుంభమేళాకు ప్రారంభం.

**ఆరోగ్యం, ఆధ్యాత్మికత:** ఈ మాసంలో చేసే క్రియలు పాపాలను హరించి, ఆయురారోగ్యాలను, మోక్షాన్ని ప్రసాదిస్తాయని నమ్మకం.

**శుభకార్యాలు:** వివాహాది శుభకార్యాలకు మాఘ మాసం మంచిదని భావిస్తారు.

# ఘనంగా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ వర్ధంతి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా స్టేట్ ఫైనాన్స్ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎండి షబ్బీర్, టిడిపి నాయకులు నివాళు లర్పించారు.సినీ వినీలాకాశంలో ధ్రువతార రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడు అని షబ్బీర్ కొనియాడారు. తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని, తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం అని అన్నారు. ఆయన వేసిన బాట మన అందరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టేట్ హౌసింగ్ డైరెక్టర్ బోరెడ్డి జగన్నాథ్ రెడ్డి మాట్లాతూ సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటాడన్నారు,ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరమని అవి ఎన్టీఆర్‌లో ఉండేవన్నారు. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారన్నారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారని, ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారని తెలిపారు. అలాగే తెలుగువారి గుండెచప్పుడు,సినీ, రాజకీయ రంగాల్లో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళు లర్పించారు. పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సమతావాది, స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాబు షరీఫ్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, పాలకమండలి చైర్మన్ పి.వి.రమణ, వేణుగోపాల్ రెడ్డి, శివశంకర్, గంగరాజు, తిప్పారెడ్డి, కృష్ణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మొదలగు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక

## - బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఆయన జీవన లక్ష్యం
## ఎన్టీఆర్ వర్ధంతిలో ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ నివాళులు



**పెళ్లకూరు -సూర్య వాస్తవం:**మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన మహోన్నత నాయకుడని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.ఎన్టీఆర్ 31వ వర్ధంతి సందర్భంగా సూళ్లూరుపేట పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయ జీవితమంతా పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసమే అంకితమైందని కొనియాడారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది నెలల వ్యవధిలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అరుదైన ఘనత ఎన్టీఆర్?కే దక్కుతుందని తెలిపారు. తెలుగు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి, రాజకీయ వ్యవస్థలో చారిత్రక మార్పులు తీసుకొచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.రూ.2 కిలోల బియ్యం పథకం, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం వంటి విప్లవాత్మక సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధిని ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నారని డా. నెలవల విజయశ్రీ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎన్టీఆర్ చూపిన ప్రజాక్షేమ బాటలోనే తాము ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతో రమేష్, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొక్కు శంకరయ్యతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి కట్టడికి కఠిన చర్యలు



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:**
జిల్లా ఎస్ప పి. జగదీష్ ఆదేశాల మేరకు... గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టే దిశగా అనంతపురం త్రీటౌన్ సి.ఐ శ్రీ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా అనంతపురం త్రీటౌన్ పరిధిలోని వివిధ పార్శిల్ సర్వీస్ కార్యాలయాలు మరియు ఆర్టీసీ బస్టాండులలో స్నిఫర్ డాగ్ సహకారంతో విస్తృత తనిఖీలు కొనసాగాయి. పార్శిళ్ల ద్వారా గంజాయి లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాలు రవాణా అవుతున్నాయా అనే కోణంలో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు.



ఈ తనిఖీల ప్రధాన లక్ష్యం గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ వినియోగం, రవాణాను అరికట్టి ప్రజల భద్రతను కాపాడడమేనని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రత మరియు గంజాయి కట్టడి దృష్ట్యా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.
అనుమా నాస్పద పార్శిళ్లపై అప్రమత్తంగా ఉండా లని, పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే ప్రజలు ఎవరైనా మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీ సులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.



## తెలుగువారి ఆరాధ్య దేవుడు
## నందమూరి తారక రామారావు

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు తెలుగువారి ఆరాధ్య దేవుడు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాణాల మల్లికార్జున రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే కమ్మవారి సత్రంలో ఉన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి, పూజ శివయ్య యాదవ్, మేకల సుధాకర్, లగసాని వీరయ్య యాదవ్, కోనేటి నాగరాజు రాయల్, తిప్పన జయరాం, తిప్పన సురేష్, పుట్టాల శివ, బాలా గౌడ్, నాగయ్య యాదవ్, మస్తాన్, ఓబుల్ రెడ్డి, సన్నపురి శీను, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావుకి ఘన నివా ళులర్పించిన
## గుత్తి తెలు గుదేశం పార్టీ నాయకులు



**గుత్తి- సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో ఎంల్ ఏ గు మ్మనూరు జయరాం అదేశా లు మేరక వారి తనయుడు గుత్తి మరియు పామిడి ఇం చార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో గుత్తి ప ట్టణం ఎన్టీఆర్ సర్కిల్ నందు బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి పేదల పాలిటి పెన్నిధి అయినటువంటి తెలుగుదే శం పార్టీ వ్యవస్థాపకులు విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నం దమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎ న్టీఆర్ విగ్రహానికి పాలాభిషే కం చేసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.అనంత రం గుత్తి తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల పాలిటి పె న్నిధిగా నిలిచి పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం లాంటి అనేక మంచి పథకా లను అందించారు బడుగు బలహీన వర్గాల వారు ఈ రోజున రాజకీయంలో గాని అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారు అంటే అది ఒ క మన స్వర్గీయ నందమూరి తారక రామారావు వలన మ న ముందుకు సాగుతున్నామ ని తెలియజేశారు.అలాంటి మహనీయుడు స్వర్గీయ నం దమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన ను స్మరించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం మరియు మండ లంలో ఉండేది ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## తెలుగువాడి ఘనతను ప్రపంచానికి
## చాటిన మహనీయుడు, ఎన్టీఆర్
### - నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం :** తెలుగువాడి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహనీయుడు, ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియాడుతూ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు, సినీ రంగంలో శిఖర స్థాయికి ఎదిగి, రాజకీయాల్లో ప్రజా నాయకుడిగా విశిష్ట గుర్తింపు పొందారు. తన అపార ప్రతిభ, ఆత్మనిబ్బరం, ప్రజాసేవా తపనతో సాధించిన విజయాలు ఆయన మరణానంతరం కూడా ప్రజల హృదయాల్లో వెలుగుతూనే ఉన్నాయి. తెలుగు ప్రజలందరి ప్రేమతో ప్రసిద్ధి చెందిన నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుని స్మృతికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వినమ్ర నివాళులు అర్పించారు.

## క్రీడలలో ఆశక్తి కలిగి ఉండాలి
### - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు -సూర్య వాస్తవం :** ప్రతి ఒక్కరూ క్రీడలలో ఆశక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు.నంద్యాల కొండారెడ్డి యువసేన ఆధ్వర్యంలో యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ నిర్వహించిన మన ఊరు మన ఎమ్మెల్యే సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆదివారం అన్ని క్రీడా విభాగాలలో ఫైనల్ మ్యాచ్ లలో ఎమ్మెల్యే, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని, క్రీడల వలన శారీరక దృఢత్వం, ఆరోగ్యంతో పాటు పలు రకాల ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు. క్రీడలకు వయస్సుకు సంబంధం లేదన్నారు. అదేవిధంగా యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలను విజయవంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన మిత్ర బృందానికి, కోచ్ లకు, క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఫుట్ బాల్ క్రీడా విభాగంలో విన్నర్స్ అన్ స్టాపబుల్ రెబల్స్, రన్నరప్ షాడో స్ట్రైకర్స్, బాక్స్ క్రికెట్ లో కడప టీం విన్నర్స్, ప్రొద్దుటూరు టీం రన్నరప్, షటిల్ బ్యాడ్మింటన్ లో సాయి, యోగి విన్నర్స్, బాలాజీ, యోగేష్ రన్నరప్ గా నిలిచారు. కాగా వీరందరికీ మొమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు బచ్చల వీర ప్రతాప్, తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఎస్ జబీబుల్లా, నంద్యాల హరినాథరెడ్డి, ఐదో వార్డ్ కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ సభ్యుడు వెంకటప్పగారి సుధాకర్, కోర్రపాడు రామచంద్రారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఎస్సై శంకర్, మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తలారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# ప్రజా దర్బార్‌కు వినతుల వెల్లువ

- పార్టీ కార్యాలయానికి తరలి వచ్చిన నాయకులు, బాధితులు
- సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న మంత్రి





**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది. ఆదివారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న మంత్రివర్యులకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నార న్నారు. దీంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడ కూడదనే ఉద్దేశంతో ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. జిల్లాలోని అధికారులందరూ బాధితుల సమస్యలను సీరియస్‌గా తీసుకుని వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను మంత్రివర్యులు ఆప్యాయంగా పలకరించి వారి అర్జీలను స్వీకరించి సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని బాధితులకు భరోసానిచ్చారు.

## తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన

# గొప్ప మహనీయులు నందమూరి తారకరామారావు

- రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి







**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూల చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాయచోటి పట్టణం, డి.అబ్బవరం గ్రామం నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.....తెలుగు ఖ్యాతిని దేశ నలుమూల వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు గారు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ కూడా ఆయన అందరి మనస్సుల్లో చిరస్థాయిగా ఉండిపోయాన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో ఉన్నాయని...వాటిని యువత స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో మన ప్రాంతంలో ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ఆయన కృషి మరువలేనిదన్నారు. పేదల పెన్నిది, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన మహా నాయకుడు అన్నారు. అప్పట్లో రూ.2 కే కిలో బియ్యం, విప్లవాత్మక సంక్షేమ పథకాలతో..చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు, టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవలు తెలుగు జాతికి చిరస్మరణీయం

## - మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం





**నాయుడుపేట– సూర్య వాస్తవం:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు సేవలు తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. నాయుడుపేట పట్టణ ంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలే కరులతో మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేదల సంక్షేమం కోసం, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిల బెట్టేందుకు చేసిన కృషి మరువ లేనిదని తెలిపారు. రాజకీయాల్లో విలువలు, పరిపాలనలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన నాయకుడిగా ఎన్టీఆర్ దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్, కట్టా వెంకటరమణారెడ్డి, గున్నం మధుసూదన రెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పసల గంగా ప్రసాద్, జివిఆర్ నాయుడు, అవధానం సుధీర్, కరీం భాయ్ చెంచయ్య, పోట్లపూడి రాజేష్, నిత్య కృష్ణారెడ్డి, వినుకొండ ధను ంజయ, జువ్వలపాటి మస్తాన్, మల్లికార్జున్ రెడ్డి, ఆబోతుల బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగు మహిళా నాయకులు చెందేటి సుజాత, తుపాకుల కన్నెమ్మ, హైమావతి, సంపూర్ణమ్మ, చిట్టేటి రేవతి పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు.

## తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టీఆర్



**వేంపల్లె –సూర్య వాస్తవం:** తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని వేంపల్లెలో టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణ జన్ముడని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తీసుకెళ్లుతున్నట్లు చెప్పారు. పులివెందులలో టీడీపీ ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలను నేరవేర్చేందుకు ప్రతి కార్యకర్త ముందడుగు వేయాలని కోరారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయాలో కూడ ఎన్టీఆర్ ఒక వెలుగు వెలిగినట్లు చెప్పారు. రాజకీయం అనేది ప్రతి ఒక్కరికి చాటి చెప్పడం జరిగిందని చెప్పారు. చిరస్థాయిగా ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ నిలచి పోవడం జరిగిందని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడిన నాయకున్ని ఇలాంటి కార్యక్రమాలతో ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, శివకృష్ణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి, దేవస్థానం ఛైర్మన్ పివి రమణ, మాజీ దేవస్థానం ఛైర్మన్ ఎద్దులకొండ్రాయుడు, నల్లగారి కృష్ణారెడ్డి, తక్కెల షరీఫ్, డాక్టర్ కరీముల్లా, పూల అల్లాబక్షు, పాపిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మెస్త్రీ రమణతో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ

# మహా నాయకుడు ఎన్టీఆర్



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం :** తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు అన్నారు. నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కమ్మవారి సత్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ముడుమాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ నారాయణ,మాలి నేని రామయ్య, మల్లె బాలకృష్ణ (ఎద్దులాయిపల్లె )శీలం నరసింహ గౌడ్,మాధవ నాయుడు, సారే రామానాయుడు, ఆది బోయిన గురయ్య,ఆవుల దస్తగిరి నాయుడు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భారీ అన్నదాన కార్యక్రమం నందమూరి తారక రామారావు అభిమానంతో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పుట్టా అభిమానులు ఆవుల దస్తగిరి నాయుడు, రెడ్ల దిన్నె నాగ ఖాదరయ్య, ఇటుకుల ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం నాయకులు ముడుమాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా

# రాయచోటిని కొనసాగించాలి

### - జిల్లా సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ వి.ఆర్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** ఆర్ఎస్ఎస్ జాతీయనాయకులు శ్యాంజీని కలిసి అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించే విధంగా ప్రభుత్వానికి సూచించాలని అభ్యర్థిస్తూ వినతిపత్రం సమర్పిస్తున్న రాయచోటి జిల్లా సాధనసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ వి.ఆర్ రెడ్డి అన్నారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )